
# వ్యయంతో కూడుకొన్న మరమ్మత్తుల ఖర్చు నుంచి తప్పించుకొనండి.

## నియమంగా మూడు విధాల పనిచేసే త్రీ-ఇన్-వన్ ఆయిల్ ఉపయోగించండి.

3 IN 1

## త్రీ-ఇన్-వన్ ఆయిల్



కుట్టు మిషనులు, సైకిళ్ళు, పంఖాలు, తాళాలు, మడత బందులు మొదలైన అనేక గృహోపకరణాలకు నియమంగా ఆయిలు వెయ్యవలసిన అవసరం వుంటుంది. లేకపోతే అవి త్రుప్పు పట్టి పాడయిపోవడమో, మైల జమకూడడం మూలంగా సరిగ్గా పని చేయకపోవడమో జరుగుతుంది.

అన్ని ఆయిలులూ ఒకే విధంగా పని చేయవు. మూడు విధాల పని చేస్తుందేమో, త్రీ-ఇన్-వన్ ఆయిలు చాలా శ్రేష్ఠమయింది:

✓ శుంఠనగా పనిచేస్తుంది — యంత్ర పరికరాలు నిరాఘాటంగా పనిచేస్తాయి.

✓ శుభ్రం చేస్తుంది — పలుచగా వుంటుందేమో యంత్ర పరికరాలలో చక్కగా వ్యాపిస్తుంది. ధూళికి అవి జాం కాకుండా చూస్తుంది.

✓ త్రుప్పు పట్టనీయదు — కేవలం ఈ ఆయిలులోనే ఒక ప్రత్యేక త్రుప్పు నిరోధక పదార్థము వుంది.

మీ విలువైన గృహ పరికరాలను కాపాడుకొనేటందుకు నియమంగా సరియైన ఆయిలు వెయ్యండి — త్రీ-ఇన్-వన్ ఆయిలు.

## త్రీ-ఇన్-వన్ ఆయిల్

### యంత్ర పరికరాలకు సాటిలేని సంరక్షణకారి.

GM: T/1/73 A

Licenced user of TM: Geoffrey Manners & Co Ltd


అక్కడక్కడా బండ రాళ్ళతో, సరివి పొదలతో నిర్మానుష్యంగా ఉంది సముద్ర తీరం. తెల్లని మబ్బులు బారుగ దూది పింజల్లా ఆకాశమంతా పరుచుకుంటున్నాయి. హోరుగాలికి పైపైకి లేచి పడుతున్న కెరటాలు విరజల్లిన మల్లె పువ్వుల్లా కంటికి కనుపిస్తూ ఉంటే అతి మనోహరంగా ఉంది సాగర తీరం! పరిసరాలకు అనుగుణంగా అతని సన్నిధిలో ఎప్పుడూ అనుభవించే హాయి ఆ రోజు కానరావడం లేదు రాధకు.

అందుకోవడానికి వీాదకు వస్తున్న తరంగాలను దాటుకుంటూ నడుస్తున్న రాధకు పాదాల క్రింద ఇసుక నీళ్ళలో కరిగిపోతుంటే ఏదో అగాధంలో పడిపోతున్నట్లు ఉంది. మదిలో భయంకరమైన భావన ఏదో, తీవ్రమైన గాలి దుమారంలో తెగిన గాలిపటంలా కొట్టుకు పోతున్నట్లు చేస్తున్నది.

"ఈ రాధ నాది" అని వేలి బొటన వేలితో తడిసిన ఇసుకపై పళ్ళు బిగబట్టి, ఊపిరి గట్టిగా పీలుస్తూ బలంగా వ్రాస్తున్న అనంత్‌ను చూస్తూ ఉంటే పిచ్చిగా ఉంది రాధకు. అనంత్ శరీరంలో వెర్రి ఆవేశం అలల కంటే జోరుగా ఎగిరెగిరి పడుతున్నదని రాధకు తెలుసు! అతన్ని దరికి తీసుకుని ఓదార్చాలని రాధకు ఎంతో ఉంది. కానీ, దిగజారిన స్త్రీం జాబితాలో పడిపోవద్దని అంతరాత్మ చేస్తున్న హితబోధ 'అతన్ని తిరస్కరించి బలిపీఠం ఎక్కమని ప్రోత్సహిస్తూ' ఉంటే ధైర్యం చిక్కడం లేదు. గుండెలు మాత్రం దబదబా కొట్టుకొంటూ శబ్దం చేస్తున్నది. కాళ్ళు వణికి శరీరమే తేలిపోతున్నది. తను పడిపోతున్న అగాధం ఏమిటో రాధకు అర్థం కావడం లేదు. అది పూలబాట మాత్రం కాదని ఎవరో చెప్పి పాడుస్తున్నారు. ఆ బాటలో పెద్దల నుండి దీవెనలు, సహకారము, గౌరవ మర్యాదలు లభించవనే వెర్రి తాపత్రయం ఆమె కంఠాన్ని నొక్కి పారేస్తున్నది. నోటి వెంట మాట రావడం లేదు. శరీరం నిస్సహాయంగా, చంచలంగా ఊగుతూంటే సంధిగ్దావస్థలో రాధకు ప్రాణమే పోతున్నట్లుంది.

ఇదివరలో వాళ్ళిద్దరూ ఇదే సముద్ర తీరాన ప్రశాంతంగా, శాంతంగా ఎన్ని సాయం సమయాలు గడపలేదు? అపారంగా చదివిన అనంత్ కబుర్లు వింటూ, అతని నడవడి మెచ్చుకుంటూ అతన్ని ఆదర్శ పురుషుడని గౌరవించి ఆరాధించింది. గుప్తంగా ప్రేమించింది కూడా. కానీ, ఈ నాడు?

ఆ సాయంత్రం నిస్పందేహం అనంత్ రక్తనాళాలలో ఉడుకు రక్తం ఉబికి ఉబికి ప్రవహిస్తున్నది. అది ఏ క్షణమో బద్దలయి తనను కబళించేటట్లు ఉందని రాధకు తెలుసు. అయినా, అతనికి దూరంగా పారిపోవాలనిపించడం లేదు. ఇష్టపడే అతని వెంట అంత దూరం షికారు వచ్చింది. గత అయిదు సంవత్సరాలుగా అతని కొరకు హృదయంలో పొంగి పొరలి ప్రవహిస్తున్న మమత ఇప్పుడు జలపాతంలా ముంచుతుంటే అపరాధినిలా నిలబడిపోయింది రాధ!

గాఢంగా ఆమె కళ్ళలో కళ్ళు పెట్టి చూచాడు అనంత్.

వాళ్ళు గడిచిన ఆరేడు సంవత్సరాలుగా ఒకరినొకరు ఎరుగుదురు. ఇద్దరి మధ్యా రక్త సంబంధం లేదు. చట్టబద్ధమైన సంబంధం అంతకన్నా లేదు. స్త్రీ పురుషుల మధ్య మామూలుగా ఉండే శారీరక సంబంధం అంతవరకూ లేనే లేదు. అయినా, ఇద్దరూ ఆప్తులు. ఒకరి కొకరు ఎంతో కావలసిన వారు. ఈ అయిదు సంవత్సరాలు హద్దు మీరకుండా ఆమెకు ఎంతో సన్నిహితంగా మెలిగాడు అనంత్. ఆమెను ప్రేమించి గౌరవించాడు. తమ స్నేహానికి ఎనలేని విలవ ఇచ్చాడు.

కానీ, ఈ నాడు? ...

డామిట్! ఈ అనంత్ రాధకు ఏమీ కాడు. ఈ విలవ కట్టలేని సంబంధానికి అర్థం లేదంటున్నారు!

'లీగల్ రైట్!' అంటూ అరుస్తున్న న్యాయమూర్తులు, 'సోషల్ రైట్!' అంటూ చెప్పుకు వస్తున్న సంఘ సంస్కర్తలు... ఈ అధికారాలు రెండూ తనకు రాధ లేదని వేలు ఎత్తి చూపిస్తున్నవి. డామిట్! అయితే, తన నిర్ణయం కూలిపోవలసిందేనా? ఈ పవిత్రమైన అనురాగ బంధానికి స్వస్తి చెప్పవలసినదేనా? రాధ బ్రతుకు నైరాశ్యంతో పూడుకు పోవలసిందేనా? ఇదేనా న్యాయం?

పొంగుతున్న కడలిలా నురుగులు కక్కుతున్నాడు అనంత్. అతని శరీరంలో భరించలేని ఆవేశం దెబ్బకు మనసు తట్టుకోలేనట్లు "రాధా!" అంటూ ఒక్కసారి ఆకాశం దద్దరిల్లి పోయేటట్లు అరిచి, బలంగా రాధను తన గుండెల్లో లాక్కున్నాడు అనంత్!

ఇనుములా కాలిపోయింది అతని శరీరం!

వాళ్ళ పరిస్థితి అర్థం చేసుకున్నట్లు ఉగ్రరూపం దాల్చాడు సముద్రుడు

పెద్ద అల ఒకటి విసురుగా వచ్చి వాళ్ళను నీటిలో ముంచేసింది. నీటి ఒత్తిడికి తట్టుకోలేనట్లు ఇద్దరూ ఇసుకమీదకు ఒరిగిపోయారు. ఇనుములా కాలిపోతున్న అతని శరీరం చల్లటి నీటి తాకిడకి క్షణం సేపు ఉపశమనం పొంది నట్టయింది. అతని బిగి కౌగిలిలో ఉక్కిరి బిక్కిరి అయిపోయి 'అవునవలేక— కాదన లేక' తల్లడిల్లి పోతున్న రాధను జాలిగా చూచి గట్టిగా మూలిగాడు అనంత్.

ఆదర్శం ఏదో అడ్డు వచ్చినట్లు రాధకు కాస్త దూరంలో చతికిలపడి పోయాడు అనంత్.

తడిసిన బట్టల బిగువులో రాధ ఒంపుల శరీరం అతని కంటికి ఇంకా ఆకర్షకంగా కనిపించింది. ఆమె కను రెప్పల మీద నుండి ముత్యాల్లా నీటి బొట్లు పెదవుల మీదకు జారుతుంటే లేడిపిల్లలా బెదురుతూ, అందంగా, అమాయకంగా అతని కళ్ళలోకి చూసింది రాధ. రాధను చూస్తుంటే అతని శరీరంలో బలమైన కోరికలు ఇంకా గాఢంగా తొందర చెయ్యడం మొదలు పెట్టాయి. నిస్సహాయంగా ఇంకేమీ చేయలేక రాధకు చేతులు జోడించి నమస్కరించాడు.

"రాధా! ఈ సంఘానికి ఒక దణ్ణం! మన సంప్రదాయాలకు ఒక దణ్ణం! నీ మనస్సులో రగులుతున్న సంఘర్షణ లకు ఒక దణ్ణం. కానీ, రాధా! నీ గుండెని ఒకసారి అడిగి చూడు—అవి నా కోసరం ఎలా కొట్టుకుంటున్నాయో వినిపించుకో! నాకు నువ్వు కావాలి, నీకు నేను కావాలి, రాధా! మన సంబంధం పవిత్రమైనది, రాధా! నీకు వాళ్ళతో ఉన్న సంబంధం కన్నా ఇది హీనమైనది కాదని నీ అంత రాత్మకు చెప్పుకో. నా కోసరం నీలో పొంగి పొరలుతున్న అనురాగాన్ని అడ్డ గించకు, రాధా, ఇది అడ్డ శక్యము కాని బంధం!" ఆవేశంగా అరిచాడు అనంత్.

అతని మాటలకు రాధకు అతని ఒళ్ళో వెళ్ళి పడాలనిపించింది కానీ, అంత పనీ చేయలేక కళ్ళు గట్టిగా మూసు కుంది. కాసేపటికి చేతులు జోడించి భగవంతుణ్ణి ప్రార్థించింది.

"'ఈ రాధ ఎవరిది, ప్రభూ?' నిర్ణ యించ మని దేవుణ్ణి అడుగుతున్నావు కదూ? దీనికి జవాబు భగవంతుడు కూడా చెప్పలేడు, రాధా! ఈ నిర్ణయం మాత్రం నీదే! ఈ ప్రశ్నకు జవాబు నీ అంతరంగంలోనే దాగి ఉందని తెలుసుకో, రాధా!" అంటూ చెప్పాడు అనంత్.

## 2

రాధ వివాహిత! పది సంవత్సరాల క్రితం భానుమూర్తి ఆమె మెడలో



- ఉమ

మంగళసూత్రం కట్టి మూడు రోజుల తరవాత ఆమెను వదిలి తన దారిన తాను తన్నా వెళ్ళిపోయాడు.

ఇప్పుడు రాధ వివాహితే కాదు, మాతృమూర్తి కూడా! మూడు వాళ్ళ ముచ్చట తీరిందో లేదో రాధ గర్భం కూడా ధరించింది. నవమాసాల అనంతరం పండు వంటి కొడుకును కన్నది. రాధ బిడ్డ రాజా కిప్పుడు తొమ్మిది సంవత్సరాలు. కన్న తండ్రి రూపం ఎలా ఉంటుందో తెలియకపోయినా— "మా నాన్న పేరు భానుమూర్తి" అంటూ చక్కగా చెప్ప గలడు రాజా. కన్న తండ్రి బ్రతికే ఉన్నాడని రాజాకు తెలుసు కానీ, అతను అందరి తండ్రుల్లా తనతో ఎందుకు ఉండడంలేదో మాత్రం అర్థంకాలేదు.

"అమ్మ మీద కోపం వచ్చి నాన్న వెళ్ళిపోయాడు" అని అమాయకంగా అందరితోనూ అంటూ ఉంటాడు.

బాపిరాజుగారు రా చూ రు హైస్కూల్లో హెడ్‌మాస్టర్‌గా పని చేసేవారు. రాధ ఆయనకు ఒక్కగాని ఒక్క బిడ్డ. చిన్న నాడే తల్లిని పోగొట్టుకున్న రాధను గారాబంగా కంటి పాపలా చూసుకున్నారు. కానీ, ఏం లాభం? రాధ నుదుటి వ్రాత మాత్రం మార్చలేక పోయారు. తండ్రి ప్రోత్సాహంతో రాధ కష్టపడి చదువుకుని టీచర్ ట్రెయినింగ్ పూర్తి చేసి, ఆడపిల్లల బడిలో పంతులమ్మగా చేరింది.

విధవరాలు వేదవతి కొడుకు అనంత్. అతనికి లైబ్రరీలో ఉద్యోగం. లైబ్రరీలోనే రాధకు పరిచయం అయినాడు అనంత్. చాలాకాలం అతని నడవడి, అతని మంచితనం దూరం నుండే గమనిస్తూ వచ్చింది రాధ. ఒకనాడు మాటల సందడిలో 'ఎక్కడైనా అద్దెకు ఇల్లు దొరుకుతుందేమోనని ప్రయత్నిస్తున్నట్లు' అనంత్ రాధతో చెప్పడం సంభవించింది. ఆ ఊళ్ళో బాపిరాజుగారిది పెద్ద ఇల్లు. అప్పటికే అందులో మూడు కుటుంబాలు అద్దెకు ఉంటున్నాయి. రాధ వాళ్ళు ఉంటున్న భాగం చాలా విశాలమైనదే. అందులో కొంత భాగం అనంత్‌కు, అతని తల్లికి అద్దెకు ఇస్తే బాగుంటుందని తండ్రికి సలహా ఇచ్చింది రాధ. రాజా చదువుకు అద్దె కలిసి వస్తుందని వెంటనే ఒప్పుకుని రెండు గదులు అనంత్‌కు అద్దెకు ఇచ్చారు బాపిరాజుగారు. దానితో ఆ రెండు కుటుంబాలు కలిసిపోయి తిరుగుతూ, అతి సహజంగా, సన్నిహితంగా మారాయి.

రాధ, అనంత్ ప్రతి రోజూ కలిసి ఉద్యోగాలకు వెళ్ళి రావడం తప్పనిసరి అయింది. రాజాను వెంటబెట్టుకుని బజార్లు తిరిగి రావడం, క్రమంగా రాజా వెంబడి లేకపోయినా సముద్ర తీరాన షికార్లు చేసిరావడం అలవాటు చేసుకున్నారు. వాళ్ళను ఒకటిగా చూడడం చుట్టుపట్ల ఉన్న వారికి కూడా విచిత్రంగా అనిపించలేదు. వాళ్ళ స్నేహాన్ని ఎవరూ అన్యథా భావించలేదు. దానికి కారణం—రాధ ఒక తల్లి బిడ్డ కావడమే!

అలా అద్దె ఇంటిలో చేరి రాధ హృదయంలో స్థానం చేసుకున్నాడు అనంత్.

రెండు నెలలుగా రాధలో ఏదో మార్పు కనిపెట్టాడు అనంత్. ఆమె ఎప్పుడూ ముభావంగా ఉండిపోతున్నది. అవసరమైతే కానీ ఎవరితోను మాట్లాడడం లేదు. అనంత్‌కు దూర దూరంగా ఉండి, అతని వెంట షికార్లు కూడా మాని వేసింది. ఇదంతా చూస్తే అనంత్‌కు ఎన్నడూ లేని బాధ కలిగింది. ఆమె అతనికి దూర దూరంగా మెలుగుతూ ఉంటే, ఆమెకు దగ్గర కావాలనే కోరిక ఏదో మునుపెన్నడూ లేనంత దృఢంగా ఏర్పడింది. ఆమెను వివాహం చేసుకోవాలని నిశ్చయించుకున్నాడు. తన నిశ్చయం ముందుగా తల్లితో చెప్పుకున్నాడు. దానికి ఆవిడ బాధగా—"రాధను చేసుకునే హక్కు నీకు లేదురా!" అంటూ తప్పుకుంది.

ఆ రోజు తన నిర్ణయం బాపిరాజు గారికి కూడా తెలుపుదామని కొలను గట్టు మీద కూర్చుండి పోయాడు.

సాయంత్రం వేళ సంధ్య చీకటిలో దేవాలయంలో అర్చన ముగించి, తలలో కనకాంబరం పువ్వులు తురుముకుంటూ బాపిరాజు గారి వెంట వస్తున్న రాధను పరీక్షగా చూచాడు అనంత్. అతని శరీరంలో వింత వింత కోరికలు, కోతకు సిద్ధంగా ఉండి బరువుగా వంగిపోయి, చిరుగాలికి మెల్లగా కదులుతున్న వరి కంకుల్లా తొందర పడుతుంటే తనలో వచ్చిన పరిణామానికి ఆశ్చర్యపోయాడు అనంత్. రాధకొరకు ఎంతగా తపించిపోతున్నాడో, ఆమెతో తనకున్న అనురాగ బంధం ఎంత వీడని బంధమో అర్థం అయింది.

రాధ అతని వైపు చూడనట్లు నటించి ఇంటి తోవ పట్టింది. బాపిరాజు గారు మాత్రం కొలను గట్టు చేరుకున్నారు.

గట్టు మీద కూర్చుంటూ, "దేవాలయం లోకి రాలేదేం?" అని అడిగారు.

"నా గురించి మీ అభిప్రాయం ఏమిటని?" అంటూ తటపటాయించకుండా అడిగాడు అనంత్.

ఇటువంటి ప్రశ్న వేస్తాడని ఎదురు చూడని బాపిరాజుగారు నిర్ఘాంతపోయి కాసేపటికి తేరుకున్నారు.

"అదేమిటి అలా అడుగుతున్నావు? నీ గురించి మంచి అభిప్రాయం లేకపోతే ఇన్ని సంవత్సరాలు మా ఇంట్లో ఉండనిచ్చే వాణ్ణి అంటావా!" అని నవ్వుతూ అన్నారు.

"రాధను వివాహం చేసుకోవాలని నిశ్చయించుకున్నాను. ఆమెకు విడాకులు వచ్చే ప్రయత్నం చేయండి!" అంటూ గబగబా అనేశాడు అనంత్.

"నీ ఉద్దేశం రాధకు చెప్పావా?" అంటూ శాంతంగా అడిగారు బాపిరాజు గారు.

"మొదట నా ఉద్దేశం మీకు తెలిపి, రాధతో మాట్లాడదామనుకున్నాను" అన్నాడు అనంత్.

"రాధ నీతో వివాహాని కొప్పుకోదు." ఖచ్చితంగా చెప్పేశారు బాపిరాజుగారు.


"ఎందుకూ? ఈ హిందూదేశంలో మధ్యతరగతి కుటుంబంలో పుట్టి, మన సంప్రదాయాలు, ఆచారాలు పాటిస్తున్న స్త్రీకి భర్త బ్రతికి ఉండగా విడాకులు పొంది, మళ్ళీ వివాహం చేసుకునే యోగం లేదని మీలాంటి పెద్దలంతా రాధకు నూరి పోసినందుకా?" కోపంగా అరిచాడు అనంత్.

"అనంత్..." ఏదో చెప్పబోయారు బాపిరాజుగారు.

"పది సంవత్సరాల క్రితం మెడలో మంగళసూత్రం కట్టి తల్లిని చేసి, తన దారిన తాను వెళ్ళిన పనికిమాలిన భర్త కోసరం రాధ జీవితాంతం ఎదురు చూస్తున్నదని నేను అనుకోను. కనీసం మాటవరసకైనా భానుమూర్తిని గురించి నాతో ఏం చెప్పలేదు రాధ! నిజం చెప్పాలంటే, ఇన్ని సంవత్సరాలు రాధ మెడలో ఊగుతున్న మంగళసూత్రానికి అర్థం లేదు. మీరు ఎప్పుడో మనోవర్తి దావా వేసి, రాధకు విడాకులు ఇప్పించి ఉండవలసింది. ఆచారాలూ, కట్టుబాట్లూ అంటూ రాధ జీవితం మీరంతా నాశనం చేయాలనుకుంటున్నారు. రాధకు మళ్ళీ

ఆరుబయలు

టి. ఆర్. సుబ్రహ్మణ్యం ( తిరుపతి )



వివాహం చేసుకునే హక్కు ఉంది. చాలా సార్లు ఈ విషయాలు మేము చర్చించు కున్నాము. రాధ నా దగ్గిర అంగీక రించింది. రాధ నాతో పెళ్ళికి ఒప్పుకుని తీరుతుందనే నమ్మకం నా కుంది" అంటూ ఆవేశంగా మాట్లాడాడు అనంత్.

"అనంత్! అనంత్! రాధ జీవితానికి పరిష్కారం అంత సులువైనది కాదు..." అంటూ మరేదో చెప్పబోయారు కాపిరాజుగారు.

"గోరంతలు కొండంతలు చేసి ఏమి టేమిటో మాట్లాడతారు మీలాంటి పెద్దలు. ముందు మహోవృత్తి దానా వేయండి."

అనంత్ మాటలు పూర్తి కాకుండానే అందుకున్నారు కాపిరాజుగారు.


"అనంత్, నీతో ఏమని చెప్పను? రాజా — మన రాజా భానుమూర్తి కొడుకు కాదు తెలుసా?" అని ఒక్కసారి అన్నారు.

"మీ రంటున్న దేమిటి?" అడి గాడు అనంత్.

"రాధకు ఈ సంఘంలో గౌరవ మర్యాదలు దక్కాలని రాజాను భాను మూర్తి కొడుకుని చేశాం! ఈ విషయం భానుమూర్తికి కూడా తెలును" అన్నారు కాపిరాజుగారు.

"అంటే, రాధను ఎవరో పనికిరాని విధవ మోసంచేస్తే భానుమూర్తితో వివాహం చేశారన్న మాట. అతగాడికి ఈ సంగతి తెలిసి రాధను వదిలేశాడన్న


# ఇది భారత దేశంలోని ల్యాంపు పరిశ్రమ
# క్రీ.శ. 1931



**బెంగాల్ ల్యాంప్స్ స్వదేశీ వస్తువులతో ఓం ప్రథమం ల్యాంపులు తయారు చేసి 1932 సం॥ నాటికి చీకటిని పటాపంచలు చేసింది—యీ విధంగా భారతీయ ల్యాంపుల పరిశ్రమ స్థాపన జరిగింది.**

1932 సం॥నికి పూర్వం దేశంలో వెలిగించిన ప్రతి ల్యాంపూ దిగుమతి చేసిందే. ఓ క్రొత్త ఉత్పత్తి దారు, ప్రముఖ ప్రపంచ ఉత్పత్తి దారు ప్రబలియున్న యీ రంగంలో, అడుగు పెట్టడం ఆత్మహత్యే అవుతుంది.

అటువంటి పరిస్థితులలో బెంగాల్ ల్యాంప్స్ వేరు నాటుకుంది. వ్యాపార నిమిత్తం జియల్‌యస్ బల్బుల ఉత్పత్తి యధాశక్తి ప్రారంభమైంది. యీ విధంగా భారతీయ ల్యాంపుల పరిశ్రమ పుద యించింది.

నేడు, బెంగాల్ ల్యాంప్స్ చాలా ముందడుగు వేసాయి. వారికున్న అత్యంత ఆధునాతనమైన ఫ్యాక్టరీలలో బెంగాల్ ల్యాంప్స్ రకరకాల బల్బు లను ఫ్లూరెసెంట్ ట్యూబ్‌లను, పరికరాలను, అనేక అవసరాలకు పనికొచ్చేలా తయారు చేస్తున్నారు.

అంతర్జాతీయ రంగంలో సాంకేతిక పరిజ్ఞానము తేవాల్సి పైదేశాలతో సంయుక్త సంస్థం స్థాపనకు బెంగాల్ ల్యాంప్స్ చేసే కృషి ఎంతో హర్షింప దగిన విశేషం.

భారత దేశపు ప్రపథమ ల్యాంపు ఉత్పత్తి దారులుగా, స్వయంశక్తితో, అన్ని విధాల కృషిచేసి జాతియాభివృద్ధికి కృషి చేస్తామని బెంగాల్ ల్యాంప్స్ దీక్షబూనింది.

Bengal Lamps

ది బెంగాల్ ఎలక్ట్రిక్ ల్యాంప్
వర్క్స్ లిమిటెడ్
కలకత్తా - బెంగుళూరు

Adsystems BL-1476A Tel

వ్రాయగలను? నన్ను బాగా ఆలోచించుకో నివ్వండి, నాన్నా!' అంటూ చెప్పి వెళ్ళి పోయింది. అలా ఈ రెండు నెలలు గడి పింది" అన్నారు బాపిరాజుగారు.

అనంత్ చేతుల్లో ముఖం దాచు కున్నాడు.

"ఇప్పుడు నీ నిర్ణయం ఏమిటి?" అని అడిగారు.

"రాధను నేను ప్రేమిస్తున్నాను. రాధకు ఆతన్ని వివాహం చేసుకోవాలని లేని పక్షంలో నన్నెందుకు చేసుకో కూడదూ?" అంటూ చేతులు కట్టు కుని అడిగాడు అనంత్.

బాపిరాజుగారు తల అడ్డంగా ఆడించారు.

"అంటే . . . మా వివాహానికి మీరు సమ్మతించరా?" అని అడిగాడు అనంత్.

"వారం రోజుల క్రితం నా పేర ఒక ఉత్తరం వచ్చింది. అదికూడా చదువుకో! అది చదివితే నీ నిర్ణయం తప్పకుండా మార్చుకుని, స్నేహితుడుగా రాధకు అనువైన సలహా ఇస్తావని నా నమ్మకం" అంటూ జేబులో నించి మరో ఉత్తరం అందించారు బాపిరాజు గారు.

ఆత్రతతో ఉత్తరం విప్పి చదివాడు అనంత్.

## 4

"మామగారికి!

నమస్కారం.

చాలా కాలం తరవాత ఈ ఉత్తరం వ్రాస్తున్నందుకు సిగ్గు పడుతున్నాను. ఈ మధ్యనే రాజ్మార్ వెళ్ళి ఎన్నో ప్రయత్నాలు చేసి మీ చిరునామా తెలుసుకో గలిగాను. మీకు నా మీద చాలా కోపంగా ఉండవచ్చు. జరిగిన దంతా మరిచిపోయి రాధ భవిష్యత్తు కోరి నాతో సహకరిస్తా రని తలుస్తాను. నేను రాధకు చాలా అన్యాయం చేశాను. పశ్చాత్తాపంతో ఒప్పుకుంటున్నాను. వయస్సులో ఉన్నప్పుడు అల్లరి చిల్లరిగా తిరుగుతున్నారని పెద్దలు నాకు వెంటనే వివాహం చేయాలని నిశ్చయించి రాచూరు తీసుకు వచ్చారు. అక్కడ రాధను చూచి ఆమె అందానికి ముగ్ధుడనై వెంటనే వివాహానికి ఒప్పుకున్నాను. కాని, నేను తెలివి తక్కువగా చేసిన పనులకు రాధ బలి అయిపోయింది. పశ్చాత్తాపంతో నా జీవితం చక్కదిద్దుకోవడానికి బదులు రాధను వదిలి మరో పెళ్ళి చేసుకున్నాను. ఇందులో పెద్దలుకూడా నాతో సహకరిం చారు. తరవాత వయస్సు పెరిగి బుద్ధి వచ్చేవరికి నాకు ఇద్దరు బిడ్డలు, గుణవంతురాలైన భార్య ఉష మిగిలి పోయారు. ఆమెతో జరిగిన దంతా చెప్పుకుంటే కానీ, నా మనస్సు శాంతించ లేదు. ఉష రాధను పిలిపించి నా మొదటి భార్యగా నా జీవితంలో స్థానం ఇప్పించ మని కోరింది. విడాకులు పొందకుండానే ఉషను వివాహం చేసుకోవడం మూలాన్ని చట్టానికి భయపడి మౌనంగా మిగిలి పోయాను. కాని, అప్పటి నుంచి నా ఆలోచనలన్నీ రాధ మీదే! ఆరు మాసాల క్రితం కారు ప్రమాదంలో అకాల మరణానికి గురి అయింది ఉష. చని పోయే ముందు తన బిడ్డలకు తల్లి లేని లోటు తీర్చమని, పరిస్థితుల ప్రభావానికి బలి అయిపోయిన రాధ జీవితంలో పూవులు కాయించమని, రాధను పిలిపించుకోమని కోరింది.

రాధను నా మొదటి భార్యగా, ఈ ఇంటి గృహలక్ష్మిగా నా జీవితం లోకి ఆహ్వానిస్తున్నాను. నేను విడాకుల ప్రయత్నమే చేయనందున చట్ట ప్రకారం కూడా రాధకు నా మొదటి భార్యగా ఈ సంఘంలో గౌరవ మర్యాదలూ, ఈ ఇంటి కోడలుగా అన్నింటి మీద సర్వ హక్కులూ, అధికారమూ లభిస్తాయని నేను వేరే చెప్పనక్కర లేదు.

తరవాత రాధ కొడుకు నా మొదటి బిడ్డగా చెలామణి అవుతాడు.

నేను చనిపోతే నా పెద్ద కొడుకుగా దహన సంస్కారాలు చేసే హక్కు వాడికే ఉంటుందని హామీ ఇస్తున్నాను. ఇంత కన్న ఇంకేం చెప్పగలను?

మీరు వెంటనే జవాబు వ్రాస్తే రాధను, నా పెద్ద కొడుకును వెంటనే వచ్చి తీసుకు వెళతాను. నన్ను క్షమించి, నన్ను నమ్మి, మీ అంగీకారం తెలుపుతూ వెంటనే ఉత్తరం వ్రాస్తారని ఎదురు చూస్తూ...

మీ అల్లుడు...

—భానుమూర్తి."

ఉత్తరం చదివి ముగించిన అనంత్ హృదయంలో ఎన్నడూ లేని భయం ఆవరించింది.

"ఇది చదివి రాధ ఏమన్నది?" భయంగా అడిగాడు అనంత్.

"అవుననలేదు, కాదనలేదు! రాత్రి కూడా మళ్ళీ అడిగి చూచాను. అన్నట్టు, రాత్రి నీ ఉద్దేశంకూడా రాధకు చెప్పాను" అని ఏదో చెప్పబోయారు బాపిరాజుగారు.

"రాధ ఏమన్నది?" ఆత్రంగా అడిగాడు అనంత్.

"తన మనస్సులో మందిరం కట్టించి, అందులో ప్రతిష్ఠించుకున్న దైవం నీవేనట! మనస్సు ఒక వైపూ, మాంగల్యం మరో వైపూ, కన్నతల్లి కడుపు తీపి కర్తవ్యం అంటూ మరో వైపూ లాగుతుంటే నరకయాతనే అనుభవిస్తున్నా నన్నది! ఈ వివాహ బంధానికే దూరంగా ఉండాలని నిర్ణయం చేసుకున్నట్టు నాతో అన్నది."

"అబద్ధం!" అంటూ గట్టిగా అరిచాడు అనంత్.

"అనంత్!"

"రాధ నన్ను ప్రేమిస్తున్నది. రాధ నన్ను వివాహం చేసుకోవాలి. ఇందులో త్యాగం చేయవలసిన అవసరం నాకు కనిపించడం లేదు. రాధ బతుకు వైరా గ్యంతో పూడుకుపోవడం నేను సహించను, సహించను!" అంటూ అరిచాడు అనంత్.

"అనంత్! నీకు మతి పోయింది. రాధ నిన్ను ఎలా వివాహం చేసు కుంటుంది? ఈ భారత దేశంలో పుట్టి, ఈ సంఘంలో బతుకుతూ, మన ఆచారాలకూ కట్టుబాట్లకూ అణిగి మణిగి ఉన్న స్త్రీ రాధ! రాధకు ఈ సంఘంలో పవిత్రమైన స్థానం వద్దం టావా? నీకు రాధ మీద ఎటువంటి హక్కూ, అధికారమూ లేవు. బలరాంకు రాధ మీద సోషల్ రైట్ ఉంది! తాళి కట్టిన భర్తగా భానుమూర్తికి రాధ మీద లీగల్ రైట్ ఉంది! కానీ, నీకు? నీకు ఏం రైట్ ఉందని రాధ నిన్ను వివాహం చేసుకోవాలి? మీ అమ్మ నిర్ణయం-నా నిర్ణయం-ఇది పిన్న పెద్దల నిర్ణయం—అనువైన నిర్ణయం— ఒకటి గానే ఉండబోతుంది. రాధ భానుమూర్తి వెంట వెళితే ఎంతో గౌరవంగా ఉంటుంది. ఆమె భవిష్యత్తు, రాజు భవిష్యత్తు సుఖంగా గడిచి పోతాయి." బాపిరాజు గారి మాటలు పూర్తి కాలేదు.

"నాన్‌సెన్స్!" అంటూ అరిచాడు అనంత్.

"రాధ నిజంగా ఈ నిర్ణయానికి రాలేకపోతే ఈ వివాహ బంధానికే దూరంగా ఉండి బతకడమే పవిత్ర మైన మార్గం! అప్పుడు అందరూ రాధను మెచ్చుకుంటారు. ఈ దేశంలో పుట్టి పెరిగినందుకు. . ." బాపిరాజు గారు ఏదో మాట్లాడకు పోతున్నారు. అనంత్‌కు కంపరం పుట్టినట్టు అనిపించి, చివాలున లేచి బయటకు నడిచి వెళ్ళి పోయాడు.

'రాధను ఒంటరిగా కలుసుకోవాలి. రాధను ఒప్పించి తీరాలి' అనుకుంటూ, శరీరంలో ఉడుకు రక్తం ఉబికి ఉబికి ప్రవహిస్తూ ఉంటే, రాధ బడి వైపు పెద్ద పెద్ద అంగలు వేసుకుంటూ పోయాడు అనంత్! *

క్రిందా పైనా

చిత్రం— టి. సుబ్బమ్మ (తిరుపతి)

